"అనుకోని అదృష్టం"

(శివ పేటి తరువాయి)

జ్ఞించి యిలాగే వున్నారు. ఒక్కమాట కూడా మాట్లాడలేదు. తండ్రి పరిస్థితి చూచి పిల్లలుకూడా దగ్గరికి పోవడానికి భయపడుతున్నారు. తలా ఒక మూలవున్నతాలు తీసుకుని కూర్చున్నారు. ఎప్పుడూ పిల్లలలో కళకళలాడుతూ వుండే యిల్లు నిశ్శబ్దానికి నిలయమై ది ఒక్కసారిగా భార్య యిక వుండలేక పోయింది. భర్త గదిలోకి వెళ్ళిచూసే సరికి ప్రసాద్ టేబుల్ మీద తలపెట్టుకుని అయోమయావస్థలో వున్నాడు. ఎప్పుడూ నవ్వుతూ పేలుతూ వుండే భర్తను ఆ పరిస్థితిలోచూచిన కమలకి ఆందోళన మరీ ఎక్కువైంది. దగ్గరకు వెళ్ళి ఏమండీ! అంది. ఆలోచనలో మునిగివున్న ప్రసాద్ కు ఆ పిలుపు వినిపించినట్లు లేదు. మళ్ళీ దగ్గరకు వెళ్ళి రెండు మూడు సార్లు పిలవగా ఒక్కసారి త్రుళ్ళిపడి తలపైకెత్తి భార్యవంక చూచాడు. అతనికళ్లు చింతనిప్పుల్లా వున్నాయి. ఎందుకింత బాధపడుతున్నారో చెప్పరూ? అంటూ లాలనగా అడిగింది కమల.

"కమలా! నువ్వు చెప్పినట్టు అప్పుడే వినివుంటే యిప్పుడు నువ్వు నన్నీస్థితిలో చూచి వుండేదానివి కాదు. నే నెవరికైనా తే ప్రాణంగా నమ్మాలో వాళ్లే నన్ను దగా చేశారు."

"ఎవరివంగతండి మీరు చెప్పేది?" అయోమయంగా అడిగింది.

"అంతెవరు! వాడే వెంకట్రావ్. యీ వూరునుండి నిధానా ఎత్తేశాడు డబ్బు యివ్వవలసి వస్తుందని, ఎంతగా నమ్మించాడు! ఇప్పుడు నేనేమి చెయ్యాలి" భార్య ఆలోచించింది. యీ ఒక్క యిల్లూ తప్ప యింకేముంది? ఇల్లు అమ్మమనిచెప్తే....అమ్మో! వప్పుకుంటారా! ఇన్ని అప్పులున్నకూడా యింటినిమాత్రం కాపాడుకున్నాడు. ఇప్పుడు నేను అమ్మమని చెప్తే చంపేయ్యరూ?....భార్యా ఆలోచనలో వుండడం గమనించిన ప్రసాద్, ఏమిటాలోచిస్తున్నావని అడిగాడు.

"మీకేమీ అనుకోనంటే నేనొకటి అడుగుతాను" అంది.

"ఇటువంటి సమయంలోకూడా అనుకోవటాలు, అనుకోక పోవటాలు ఏమున్నాయ్! చెప్పు యేమిటో" అన్నాడు శూన్యంలోకి చూస్తూ.

"మన యిల్లు అమ్మేస్తే?...." భయపడుతూనే అడిగేసింది.

"ఏమన్నావ్?" దాదాపు గర్జించాడు. కమల బెదిరిపోవటాన్ని చూచిన ప్రసాద్ తన చాతకానితనపు కోపాన్ని తలంచుకుని సిగ్గుపడ్డాడు. తనకోపాన్ని దిగమ్రింగుకుని శాంత స్వరంతో" కమలా నన్ను నీవు కూడా బాధించాలను కున్నావా? ఆ సంగతి నీకు తెలిసికూడా ఎలా అనగలిగావు! ..నా తండ్రి నాకు మిగిల్చిపోయిన నాయిల్లు ఒక్కటేకదా. దాన్ని కూడా తెగనమ్మకుని నా పిల్లల్ని గతిలేనివాళ్లని చేయటం నాకిష్టంలేదు, సంపాయించి పెట్టాల్సింది పోగా వున్నవన్నీ అమ్ముకోవడమేనా నేను చేయగల్గింది? ఆ మాట యింకొక్కసారి మాత్రమనకు, నేనేమయినాసరే కాని ఆ పనిమాత్రం చేయను" అంటూ కళ్లుమూసుకున్నాడు ఏమిచెయ్యాలో దిక్కుతోచక భర్తనిచూస్తూ దిగాలుపడి కూర్చుండి పోయింది కమల.

* * * *

రోజులు గడుస్తున్నాయ్, కానీ తన ప్రతుకు ఒక దారిన పడటంలేదు. తనంత దురదృష్టవంతుడు యింకొకడు వుండబోడు లేకపోతే అంతగా నమ్మినవాడు తన పా విధంగా మోసం చేస్తాడా? పాపుకారు నోటీసు యిచ్చాడు. యిరవైవేలు గంటల్లో రెండు వేలూ యివ్వవలసిందని లేకుంటే దాచా చేసి యిల్లు జప్తుచేయిస్తానని ఇప్పుడు తనేమి చెయ్యాలి? ప్రసాద్ కు యేమీ తోచక మనస్సు చెడి "మెరీనాబీచ్"కి వెళ్లాడు, ప్రశాంతంగా వుంటుందేమో అని చిన్న పిల్లల కేరింతలు, జట్లుజట్లుగా నడుస్తున్న కార్యాలయ భర్తలతో బీచంతా కిటకిటలాడుతూవుంది. అక్కడికెళ్లి కూర్చుంటే యెటువంటివాడికైనా ఆ ప్రశాంతే పూ ప్రశాంతి లభిస్తుంది. ప్రసాద్ వెళ్ళి ఒక మూల సిమ్మెంట్ బెంచీపైన కూర్చున్నాడు ఎదురుగా ఒకపెద్ద పలహారశాల కనబడుతూవుంది. తన ఉదయం నుంచీ అన్నంతినలేదు కమల యెంతగా బ్రతిమాలినా, యిప్పుడు పలహారశాలచూచే సరికి ఆకలి మెదిలింది.

లేచి మెల్లగా అక్కడికి చేరాడు. పాపం! కమలకూడా వస్తుంది-తనకేమి తిన బుద్ధవుతుంది! పలహారశాల జనంతో నిండిపోయివుంది. కొంతమంది కూల్ డ్రింక్ త్రాగుతున్నారు. మరికొందరు ఐస్క్రీమ్ చప్పరిస్తున్నారు. కీచుగానవ్వుకుంటూ ఒక ఆంగ్లోఇండియన్ చెప్తున్న మాటలు తనకు వినిపిస్తున్నాయి.

"ఏంకావాలిసార్?" ప్రసాద్ ఉలికిపడి చూచాడు. ఎదురుగుండా యూనిఫారంలోబాయ్ నిలబడివున్నాడు తనకేమి కావాలి! తనకేమీ తినబుద్ధి కావటంలేదు. అయితే మరి తనెందుకు వచ్చినట్టు? తనున్న స్థితిలో తనకేడ్రింకూ త్రాగాలనిలేదు. చివరకు "అయిస్ క్రీం పట్రా!" అన్నాడు నిలబడి తనవంకే ఎదురుచూస్తున్న బాయ్‌తో. బాయ్‌లోపలికి మాయమై ఐస్ క్రీంతో సహా ఒక్క నిముషంలో ప్రత్యక్షమయ్యాడు. ప్రసాద్ ఐస్ క్రీం వంక తదేకంగా చూస్తూ తినటానికి సిద్ధపడ్డాడు అంతలోకి నల్లకార్డర్ తెల్లపిఫాన్ చీరకట్టుకుని, ఆవువ్వుల చీరపై రోజ్‌కలర్ బౌజ్ తొడుక్కుని రెండు జడలల్లుకుని. ఎఱ్ఱటి వైలన్ రిబ్బన్లుకట్టి. ఎర్రటి చామంతిపూల దారంతో వాటిని రెండు జడలకీ జాయింట్ చేసి కట్టి, నుదుటిపై సన్నటి తిలకందిద్దుకుని, కళ్లకి కాటుక-ముఖానికి పౌడర్-చెవులకి గోల్డ్‌రింగ్స్-ఎడమచేతికి వెట్టెండ్ లేడీవాచ్-కాళ్లకి హవాయ్ చెప్పులూ-చేతికి వ్యానిటీ బ్యాగ్. తగిలించుకున్న ఒకానిడ మెరుపులావచ్చి కాళీగావున్న ప్రసాద్ ప్రక్కన కుర్చీలో కూర్చింది. ప్రసాద్ అందోళనగా చూచాడా మెరుపు, ఆమెది చిరునవ్వునవ్వింది. ప్రసాద్ తెద్దామనుకున్నాడు. కానీ మరోటోట కాళీలేదు అంతానిండిపోయివుంది. తన ప్రక్క ఆమెకూర్చున్న కుర్చీ తనకుర్చీకి కాగా అనుకునివుంది అయినా లేచి పోదామంటే తనడ్రింక్ పగమలాగేవుంది. ఏమిచెయ్యటానికీ ప్రసాద్ కు తోచలేదు. సిగ్గుతో ముఖంక్రిందికి దించుకున్నాడు. ఆ విడే మొదలుపెట్టింది. మీ పేరేమిటి ప్లీజ్?" "ప్రసాద్" అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

"ఎక్కడ పనిచేస్తున్నారు?"

"ఇక్కడే పనిమాశంపెనీలో"

"పరవాలేదు, మీపని కానివ్వండి" అంది పానుభూతిగా ప్రసాద్ తలతిప్పి బయటికి చూచాడు చేంతాతో ఐస్ క్రీం నోటికందించుకుటూ, ద్వారంలో పోలీస్ ఇన్స్పెక్టర్. ఒకద్దరు పోలీసులూ నిలబడి మావైపు చూస్తూ ఏమే మో మాట్లాడుకుంటున్నారు. వారిని చూడగానే ప్రసాద్ గుండె ఝల్లుమన్నది. తనకోసమైతే కాదుగదా! మరి తనవైపు చూస్తూ మాట్లాడుకుంటున్నారేమిటి? వాళ్ళు యిరవైనాళ్లు గంటలపైయిచ్చారు, అయినా కేసుతో పోలీసులకు సంబంధమేముంటుంది?.....మరి వాళ్లెందుకు వచ్చినట్లు!.....అదిగో! వాళ్ళు తన వైపే వస్తున్నారు!.....

ప్రసాద్ గుండె ఒక్కసారి ఆగిపోయినంత పనైంది. దగ్గరకువచ్చి నిలబడ్డ వారిని ప్రసాద్ భయంగా చూడ్డంతో వాళ్ల అనుమానం మరీ రూఢిఅయింది. ఇన్స్పెక్టర్ ముందుకువచ్చి, "ఏయ్ మిస్టర్! మిస్! యికమీరు మానుండి తప్పించుకోలేరు, యింకా యెన్ని రోజులు తప్పించుకుని తిరుగుదామనుకున్నారు?" అటూ మీసం మెలేశాడు. "ఏయ్ త్రిబాల్చెవెన్! నీళ్ల నిలాఇప్ లో వుంచండి జాగ్రత్త, ఎన్నో రోజుల్నుంచీ మా కళ్లుకప్పి తిరుగుతున్నారు." నీళ్లను చూడగానే వారి ప్రక్కన కూర్చున్న యువతి." రాజావా? నీళ్లకి భయపడ్డామనుకున్నారేమో! మన మేమి తప్పుచేశామని?" అంటూ ప్రసాద్ చెయ్యిపట్టుకుని ముందుకు లాగింది. "రావా!" అనే సంబోధన వినగానే ప్రసాద్‌కి తలతిరిగినట్టయింది. ఈమెకి తనుకావా! ఈమె ఎవరు? రావా! అంటుందేమిటి? ఎవరీమె! మోసకత్తెకాదుగదా! ప్రసాద్ విచ్చిగా అరిచాడు, "ఈమె యెవరో నాకు తెలియదు. నేనిక్కడ ఐస్ క్రీం తింటూవుంటే వాప్రక్కనవచ్చి కూర్చుంది. అంతే అంతకన్నా నాకీమెతో పరిచయమే లేదు." అంటూ.

"ఓహో? మాటలుకూడా నేర్చిన చమత్కారివే! మాకళ్ళ పడిన తర్వాత తప్పించుకోవడం ఆ బ్రహ్మదేవుడి తరం కాదు." అంటూ ఇన్స్పెక్టరామెతో నెమ్మదిగా, "ఇతనెవరు?" అనడిగాడు అనుమానం తీర్చుకోవటానికి.

"మీ కెందుకంత అనుమానం? అతను మావాడని మీకు కాదూ చెప్పేది? అబద్ధం చెప్పే అవసరం నాకేముంది? కావాలంటే అతని పేరూ, చేసేవుద్యోగం కూడా చెపాను!" అంది ధీమాగా. అంతకముందే ఆ వివరాలు అతన్నడిగి తెలుసుకోవడంవల్ల.

"అయితే అతనిపేరూ, ఉద్యోగం ఏమిటో చెప్పు?"

"అతనిపేరు ప్రసాద్, అతడు సినిమాకంపెనీలో పనిచేస్తాడు. ఇప్పుడన్నా అనుమానం తీరిందా?" అంటూ వాళ్ళవైపు కోపంగా చూచింది. ప్రసాద్‌కు యిదంతా అయోమయంగావుంది ఏమిటి! తన పేరూ, ఉద్యోగం తెలుసుకుని తనను బావ అంటుందేమిటి? ఎవరీ మోసకత్తె! యీసంగతి కమలకి తెలిస్తే నన్ను బతకనిస్తుందా? ఆసలే ఆడవాళ్ళు అనుమానపు మనుషులు ఎవరీ ఆడది? ఎంతధైర్యం! ఇవ్వెప్ కర్ ఆమెచేతిలోనిహ్యాండ్‌బ్యాగ్ సాదాచేసి యాభై రెండువేల చిల్లర రోకాన్ని బయటకు తీశాడు. తిరిగి ఆ నోట్లకట్టల్ని బ్యాగ్‌లో వుంచి తన దగ్గరే వుంచుకుని యీ యిద్దర్నీ తీసుకుపోయి స్పెషల్ లాకప్‌లో వుంచవలసిందిగా తనసిబ్బందికి చెప్పాడు

ప్రసాద్‌కు దాదాపు పిచ్చియెత్తినట్లయింది కాని ఆ యువతి మాత్రం నిశ్చలంగా వుంది చీకూచింతాలేనట్టుగా ఏమిటో లోకం! అంకా మోసంతోనే నిండివుందా? తనని అందరూ మోసం చెయ్యాలనుకుంటున్నారు.నన్ను మోసం చేసి వాళ్ళు సాధించేదేమిటి? తనదగ్గిరే ముందని? తన స్నేహితుడూ విధంగా మోసంచేశాడు. యీ యువతీ విధంగా మోసంచేస్తున్నది. నిజం తెలుసుకునే దెవరు? అయినా యీ కాలంలో నిజం యెవరికి కావాలి? నామాటలు వినే దెవరు?.... ప్రసాద్ మనసంతాపాన్తై పోయింది. ఇన్స్పెక్టర్ దగ్గర సూచి తెలుపొచ్చింది యిద్దర్నీ తీసుకురమ్మని ఇద్దర్నీ పట్టుకున్నాముగదా, అని యిన్స్పెక్టర్ కళ్ళు మెరుస్తున్నాయ్ సంతోషంగా.

"ఇన్స్పెక్టర్! ఒక్కమాటవింటారా?" అన్నాడు ప్రసాద్ ధైర్యంతేసి. ఇన్స్పెక్టర్ తలపైకెత్తి ప్రసాద్ కళ్లల్లోకి సూటిగా చూస్తూ, "తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నావా?" అన్నాడు. "కాదు ఇన్స్పెక్టర్! నేనేమీ తప్పించుకోటానికి చూట్టంలేదు, ఈమెవరో నాకసలు తెలియదు. హోటల్లో నాప్రక్కన వచ్చి కూర్చుంది. అంతేనాకు తెలిసింది. నేను చెప్తున్నమాటలు అబద్ధమనుకుంటే యీ సిటీ కాంగ్రెస్ లీడర్ "మిస్టర్ రజాక్" అనే అతడు నా ముఖ్యస్నేహితుడు, అతన్నడగండి నావిషయం మీకే తెలుస్తుంది. ఇదిగో ఫోన్ నంబర్ "అటూ నంబరు చెప్పాడు, ఎందుకైనా మాదించిది కనుక్కుంటామని ఇన్స్పెక్టర్ మిస్టర్ రజాక్‌కు ఫోన్ చేశాడు. ఈసంగతి వినగానే ఇప్పుడే వస్తున్నాననిచెప్పి బయలుదేరాడు మిస్టర్ రజాక్. కొంతసేపట్లో వారు పోలీసు స్టేషన్ ముందు వచ్చిఆగింది. అందులోనుండి మిస్టర్ రజాక్ దిగి బూట్లు టకటక లాడించుకుంటూ వచ్చాడు. ప్రసాద్ నుచూస్తూనే "హల్లో ప్రసాద్!" అంటూ దగ్గరకు వచ్చి షేక్‌హాండ్ యిచ్చాడు. ఇదంతా చూస్తున్న ఇన్స్పెక్టర్ తెల్లముఖం వేశాడు. రజాక్ ఇన్స్పెక్టర్‌తో, "ప్లీజ్ వీళ్ళిద్దర్నీ మాయింటికి తీసుకుపోయి అసలుసంగతి కనుక్కుని, వెంటనే వీళ్ళను నీకు వప్పగిస్తాను. మీకంత అనుమానంగాఉంటే మీపోలీసుల్ని మావెంట పంపండి" అన్నాడు. ఓ.కే. అలాగే, మీరడుగుతున్నారు గనుక వప్పుకుంటున్నాను" అన్నాడు.

మిస్టర్ రజాక్ ఆ యువతినీ ప్రసాద్‌నీ యింటికి తీసుకువెళ్ళాడు. భర్తప్రక్కన మరొక ఆడిని చూచి కమల అనుమానపడ్డది. రజాక్ యింట్లో కూర్చోగానే, అసలు సంగతేమిటన్నట్లు ఆ యువతివంక చూచాడు. అతనికి ప్రసాద్ యింటికి రావడం అలవాటే. ఆ యింట్లో అతను స్వతంత్రంగా తిరుగుతూవుంటాడు.

ఆయువతి తన కథ మొదలుపెట్టింది: మావాన్నగారు కోటీశ్వరుడు మా వాన్నగారికి అమ్మగారికీ నేనొక్కదాన్నే కూతుర్ని. మాఅమ్మగారు నా చిన్నతనంలోనే చనిపోయారు. నాకొక బావవున్నాడు. నాకు ఏ నిమాలో వెపంవేయాలని మహాయిష్టంగావుండేది అందుకనే మాబావనడిగాను. సరేప్రయత్నం చేస్తానని నాదగ్గర వేలకివేలు గుంజుతూ ఎప్పటికప్పుడు ఏవేవో సాకులుచెప్పుతూ వుండేవాడు. నేను నిజమేనేమో అనినమ్మేదాన్ని నన్నుఒక పెద్దసినిమాతారగా తయారు చేస్తానని మద్రాస్ పోదాం డబ్బు తీసుకురమ్మన్నాడు. నిజముగానే పూహించి మా నాన్నగారికి తెలియకుండా యిటోనుండి యాభై మూడువేల రూపాయల నోటు తీసుకుని మాబావతోపాటయలు దేరి వచ్చాను తప్పకుండా వేపయిప్పిస్తాననిచెప్పి నేనెంత తెచ్చానో యిమ్మన్నాడుకొంతతుర్పు పెట్టవలసి వస్తుందని. నేను అనుమానంగానే యింతే తెచ్చానంటూ ఒక వెయ్యి రూపాయలు మరికొంతచిల్లర యిచ్చాను ఆ పైకం పుచ్చుకొనిపోయాడుతిరిగిరపతాలేదు నేనుఒంటరిదాన్నయిపోయాను ఇంకా నయం! మొత్తం పైకాన్నంతా యిచ్చేదాన్నికాదు. మాబావన్న మామీద పోలీసు రిపోర్టు యిచ్చాడు. ఇట్లోనించిడబ్బు తీసుకొని పారిపోయామని. అదే యీ పోలీసుల తగాదా" అని చెప్పటం ముగించి కర్చీఫ్‌తో ముఖంతుడుచుకుంది. ప్రసాద్ సాంతం విన్నాడు. అందరూ కలిసి పోలీస్ స్టేషన్ చేరుకొని రజాక్ ఇన్ స్పెక్టర్‌తో. "ఇన్ స్పెక్టర్! నీళ్ళ ద్దరూ బావామరదళ్ళు నీళ్ళనిపట్టుకో మనేకదూ మీకురిపోర్టు యిచ్చింది! నీళ్లూ-డబ్బు దొరికాయికదా! ఇకమీ డ్యూటీ అయిపోయింది" అన్నాడు కాపీగా. "అదెలాసార్! యీ నీళ్ళను ఈవిడ తండ్రిగారికి వప్పగించాలిగా?" అన్నాడు. అందుకు నేనున్నానుకదూ! ఆఅమ్మాయిమాత్రం తన తండ్రినొదలి వుంటుందా? మనం చెప్పినా చెప్పకపోయినా ఆఅమ్మాయి తప్పకుండా తన తండ్రిదగ్గరకి వెళ్తుంది" అన్నాడు రజాక్ "అయితే ఈకేసు యెత్తివేస్తానుసార్, యీఫైల్ మీద వాళ్ళిద్దరికోసాటు మీరు కూడా సంతకం చేయండి" అని ముగ్గురి సంతకాలు తీసుకుని, తనవద్ద వున్న ఆమెడబ్బు మిస్టర్ రజాక్ వరంగా ఆమెకందించాడు ఇన్ స్పెక్టర్.

అందరూ కలిసి యింటికొచ్చారు. యింటికి వచ్చాక అడిగింతాయువతి ప్రసాద్‌ను. "ఎందుకండీ పోలీసుల్ని చూడగానే అలా భయపడ్డా"రని ప్రసాద్ ఆనిముషంలో వున్నతనకథంతా వూపగ్రుచ్చినట్టు చెప్పాడు. అంతావిన్న ఆయువతి తనదగ్గరవున్న ఆరు రెండు వేల చిల్లరా ప్రసాద్ చేతిలో పెట్టి ముందు మేడమీదున్న ఆపావుశాకుగారి బాకీ తీర్చండి. మిగిలినవి మీ దగ్గరే ఉంచండి అంది నవ్వుతూ. కమల ఎంత వారిస్తూన్నా వినకుండా డబ్బంతా ప్రసాద్ వరంచేసింది. కమలముఖం అదోవిధంగా మారింది. అడిగ్రహించిన ఆ యువతి వాదగ్గర తీసుకోవటానికి సందేహిస్తున్నారు. నేను మీకు చెల్లెలితో సమానం. సందేహించవద్దు అక్కా!" అంది ప్రేమగా. ఆ యువతి యొక్క హృదయపూర్వకమైన మాటలకు కమల కాదనలేకపోయింది.

"అక్కా! నీకేమీ అభ్యంతరం లేకపోతే నేను మీదగ్గరేవుంటాను, మీకు కష్టం కలుగకుండా నేను ఉద్యోగం చేస్తూ కాలం గడుపుతాను. నేను బి.ఎస్.సి చదివాను. కన్నకూతురిమీద రిపోర్టిచ్చిన ఆతండ్రిదగ్గరికి పోవటానికి నాకు మనస్సొప్పటం లేదు. ఏ తండ్రి అయినా యీవిధంగాచేస్తాడా? కూతురు ఎటుపోయినాసరే కాళ్ళకు కావలసిందే డబ్బుఒక్కటే! నేను డబ్బుకెప్పుడూ ప్రేమించను" అంది బాధగా.

అంతారజాక్ విన్నాడు. అతనికి నలభై యేళ్ళుంటాయ్. అతని మనస్సు నవనీతంలాంటిది. "అమ్మా! నీపేరేమిటి" అని అడిగాడు.

"అయ్యో! యింతమటుకు నాపేరే చెప్పలేదు. ఇంతగ్రంథం బద్దుతూన్నా. నాపేరు సంధ్య" అంది.

"సంధ్యా! నీకేమీ అభ్యంతరం లేకపోతే నాయింట్లోవచ్చివుండు. నాకూ నీ అంత కూతురుంది. ఇద్దరూ తోడూ నీడగా ఉండొచ్చు" అన్నాడు వాత్సల్యంగా సంధ్యవైపు చూస్తూ.

"అంతకన్నా నాకు కావలసిందే ముంది బాబాయిగారూ, మీమాటకాదనలేను అలాగే" అంది సంతోషంగా.

ఇంతగా తమకి సహాయంచేసినసంధ్యకి ఒకనీడ దొరికినందుకు కమలాప్రసాద్‌లు మనసారా ఆనందించారు. ఎంతయినా ప్రసాద్ అదృష్టవంతుడు. లేకపోతే ఆ సమయానికి యెవ్వరూ యివ్వలేకపోతే తనగతేమయ్యేది? అని అతనికే తెలుసు. అందుకే అతనిని అదృష్టవంతుడంటారు.

ఒకరోజు రజాక్ యింట్లో ఉన్న సంధ్యను సినిమాలో అవకాశంయిప్పించే తలంపుతో తనపరిచయాన్నంతా వినియోగించి సినిమాలోకంలో తొలిపాత్ర హీరోయిన్‌గా పరిచయం చేశాడు. అందం-బుద్ధిసూక్ష్మత-అదృష్టం వున్న సంధ్య రెండు మూడు పిక్చర్లలోనే ఒక పెద్ద ఫిలింస్టారై కూర్చుంది "అనుకోని అదృష్టం" యిద్దర్నీ వరించింది.

ఉత్తమ గార్హస్థ్యము

(శివ పేటి తరువాయి)

ప్రవరాఖ్యునింటికిఅతిథిగావచ్చెను అమ్మునివుంగవుని కతిభక్తిప్రమోదచిత్తుడై పాదార్ఘ్యమొసంగి మృష్టాన్నతుష్టుడై ప్రతినొందించి ఏయేదేశమునుండి ఎచటికి విచ్చేయుచున్నారో ఎన్ని నేవించితిరో, వానివై భవప్రాభవములగూర్చి సెలవియమని విన్నవించివాడు. తానేవించిన క్షేత్రప్రభావము తెలిగించిన కారణము ఔషధసిద్ధలేమ్మ మనిచెప్పెను. అంతప్రవరుడు "కౌతుకభరవ్యగ్రాంతరంగుడై" భక్త్యంజలి ఘటించి తన్నుశిష్యునిగా స్వీకరింపుమని యర్థించివాడు. సిద్ధుడు యీతని వినయవిధేయతకు సంతసించి తాతెచ్చిన లేహ్యా మాతనిపాదములకు పూసిచనివాడు సిద్ధుడు తల్లేహ్యామాతృప్రభావసంపాద్యుడై "తుహినశృంగ శ్యామలకోమల కాననసీమలకు పర్యాణంకట్టినాడు. ఇంతవరకు సిద్ధప్రవరుల సంభాషణ, ప్రవరుని విధేయత, సిద్ధుని వాత్సల్యత, కారుణ్యమగుమాటలు అతిథి అభ్యాగతసమాదరముఉత్తమగార్హస్థ్య ధర్మములను ప్రకటించినాడు

ఇంకా గృహస్థుడు పవిత్రుడగుటకు ప్రగతిసార్జింపజాలినది భవచ్చరణధూళి యేగాని మరేదియుగాదని నుడివినాడు. ఇందలి సత్కారపద్ధతి గమనార్హము

లేవనమాహాత్మ్యమువల్ల బ్రహ్మకైనను సగమహత్వం బెన్నతరముగాని హిమాలయోత్తుంగ శృంగ సీమలదాటి ఒకస్థలమందుదిగి మనోహరదృశ్యములు తిలకించినాడు.

మీబోటి గృహస్థులే చక్కగమండ వలయుగాని మావంటి తైర్థికులకు సత్కారము, భక్తి, ఆత్మీయత ఎందును లభింపకపోదు అని సిద్ధుడన్నమాటలు వాత్సల్యమునకు చక్కనిహేతువు లేహ్యమొసగుట యాతనియందలి అవ్యాజ ప్రేమకు చిహ్నము. గృహస్థుడు ఆపదలపాలికల్పతరువు దీనజనబాంధవుడు విపత్కాలమందు దాచియుంచినసొమ్ము వంటివాడు. పండిన పెరటిచెట్టు. అనుకూల భార్యాయుక్తుడై గృహ్యధర్మసూత్రముల యవలంబించిన వ్రీవరుని విధానము ఆదర్శవంతము. ఇదియేగాక బధిరవంగ్వంధ కీటుక తపణ కాపాలి కాద్యవాదులకు వాధుడు గృహస్థుడు అని యొక్కమాటలో పెద్దనగారు ప్రవరుని ఆదర్శవంతమైన జీవితముతో, సంఘోపకారిగా, సంస్కారిగా చిత్రించినాడు. ప్రతిభారతీయుడు నిర్వహించవలసిన కర్తవ్యము లోదించినాడు.ఆతని గూర్చి వేర్కుకోవలసిన అగత్య మీనాటి యువకులపై వెంతేనికలదు. నైష్ఠిక సదాచార వర్తనులై, నైతిక, ఆధ్యాత్మిక చింతనతో సమధురాచారముల నిర్మూలించి విప్లవాత్మక మనః పరివర్తనకలిగి కాసిల్లుదురని, అల్లసాని కవితా జిగీషకు జోహారు లర్పింతును. కవితా కింకిణి మధుమధుల తూగాడు ఆంధ్రభారతి కంకణకరణమగు మనుప్రణీత మెంతేని ఆదర్శ గ్రంథము.

పోతే పాయింట్లోవచ్చివుండు. కాకూ నీ అంత కూతురుంది. ఇద్దరూ తోడూ నీడగా ఉండొచ్చు" అన్నాడు వాత్సల్యంగా సంధ్యవైపు చూస్తూ.

"అంతకన్నా నాకు కావలసిందే ముంది బాబాయిగారూ, మీమాటకాదనలేను అలాగే" అంది సంతోషంగా.

ఇంతగా తమకి సహాయంచేసినసంధ్యకి ఒకనీడ దొరికినందుకు కమలాప్రసాద్‌లు మనసారా ఆనందించారు. ఎంతయినా ప్రసాద్ అదృష్టవంతుడు. లేకపోతే ఆ సమయానికి యెవ్వరూ యివ్వలేకపోతే తనగతేమయ్యేది? అని అతనికే తెలుసు. అందుకే అతనిని అదృష్టవంతుడంటారు.

ఒకరోజు రజాక్ యింట్లో ఉన్న సంధ్యను సినిమాలో అవకాశంయిప్పించే తలంపుతో తనపరిచయాన్నంతా వినియోగించి సినిమాలోకంలో తొలిపాత్ర హీరోయిన్‌గా పరిచయం చేశాడు. అందం-బుద్ధిసూక్ష్మత-అదృష్టం వున్న సంధ్య రెండు మూడు పిక్చర్లలోనే ఒక పెద్ద ఫిలింస్టారై కూర్చుంది "అనుకోని అదృష్టం" యిద్దర్నీ వరించింది.

మకావో విషయంలో చైనా నాయకుల రెండు నాల్కల ధోరణి

పోర్చుగీసు వలస విధానం టక్కుల మారి తనానికి పేరుగాంచింది. సలాజార్ అధ్వర్యం క్రింద అక్కడ సాగుతున్న ఫాసిస్టు పరిపాలన. అంగోలా, మొజాంబిక్. "పోర్చుగీసు" గనియాలలోనూ ఇంకా కొన్ని ఇతర ప్రాంతాలలోనూ తన వలసలను పట్టుకుని ఇంకా వేలాడుతూనేవుంది. భారతదేశం గోవా డామన్. దయ్యూలను పోర్చుగీసు జాతి సత్వంనుంచి విముక్తిచేసి సలాజార్ వలస సామ్రాజ్యంలో గండి కొట్టింది. కాని చైనా భూభాగంలో వున్న మకావో విషయంలో మాత్రం పోర్చుగీసువారు ఏ విధమైన అందోళన చెందుతూన్నట్టు కనిపించడంలేదు.

మకావో చరిత్ర

మకావో వలస జాతినత్వ చరిత్ర 1557 నుంచీ ప్రారంభమైంది. ఆ సంవత్సరం పోర్చుగీసువారు అక్కడ తమ వాణిజ్య కేంద్రాన్ని నెలకొల్పడంకోసం చైనాను డి ఒమెన్ ద్వీపకల్పాన్ని ఆక్రమించుకున్నారు అయితే మకావోపై చైనాకే సర్వంసహాధికారం వుంటుందని అంగీకరించారు. పోర్చుగీసువారు దానికి మకావో అని నామకరణం చేశారు. 1848లో పోర్చుగీసువారు అద్దెం చెల్లించడానికి మకావోపై చైనాసార్వంసహాధికారాన్ని గుర్తించడానికి నిరాకరించారు 1874లో సామ్రాజ్యవాదులచే ఛిన్నాభిన్నం చేయబడుతూన్న చైనా మకావోపై తన సర్వంసహాధికారాన్ని వదలుకోవలసి వచ్చింది.

పోర్చుగీసువారు మకావోను ఒక ఆసియా జూదగృహంగాను, ఆధునిక బందిపోటుల కేంద్రంగానూ, నల్లమందు వ్యాపారుల కేంద్రంగానూ, వ్యభిచార కేంద్రంగానూ మార్చివేశారు. 15 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన ఈ చిన్న ప్రదేశం దొంగల ముఠాలకు, విషపదార్థాల వ్యాపారులకు, దొంగబంగారు వర్తకులకు రక్షణ స్థానం అయింది. మరో హృదయ విదారకమైన విషయం ఏమంటే అక్కడ అవాటి నుంచి నివసించే చైనా ప్రజలు తమ హక్కులనన్నిటిని కోల్పోయారు. నిత్య దరిద్రంతో జీవిస్తున్నారు.

కొల్లగొట్టబడే సంపద

అన్ని ఇతర వలసలలోలాగనే పోర్చుగీసు అధికారులు. మకావోనుండికూడా కొల్లగొట్టుకుపోయే సంపదలో ఒక్కదమ్మిడీకూడ అక్కడి చైనా ప్రజల జీవిత పరిస్థితులను మెరుగు పర్చడానికి వినియోగించడంలేదు. మకావోలో ఒక భాగమైన తంగ్‌క్షు దీవిలో నివసించే కాలకాలికల కోసం ఒక పాఠశాలను నిర్మించడానికి కూడా మకావో అధికార్లు ఇటీవలేనిరాకరించారు. దానిపై స్థానిక పౌరులు తమ స్వయం కృషి మీదనే పాఠశాలను నిర్మించుకోవాలని నిశ్చయించుకొని ఒక పాత ఇంటిని పడగొట్టి ఆ స్థలంలో పాఠశాల భవననిర్మాణానికి సన్నాహాలుచేయవారంభించారు. ఈ పని నెరవేరకుండా చేయడంకోసం పోర్చుగీసు అధికార్లు క్రిందటి సంవత్సరం 15వ తేదీన పోలీసులనుపంపి ఆ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని చాలా మందిని గాయపర్చారు. అంతటితో ఆగక అందుకోసం అందోళనచేసే మకావో ప్రజలపైకి డిసెంబరు 3,4 తేదీలలో సాయుధ శకటాలను, టాంకులను ఉపయోగించి నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపి దాదాపు 150 మందిని గాయపర్చి కొందరిని చంపారు. మకావో వీధులలో చైనీయుల రక్తం ప్రవహించింది.

అయితే తమ భూభాగంపై సాలాజార్ వలస ప్రభుత్వం సాగిస్తున్న ఈ హింసా కాండపట్ల, చైనావారి వైఖరి ఏమిటి? వలస విధాన వ్యతిరేకులలో తమంతటి పట్టుదల గలవాడులేరన్నట్లు ప్రవర్తింపజూసే చైనా నాయకులు ఈ విషయమై ఎక్కువ పట్టించుకోలేదు. పోర్చుగీసు వలసవాదులపట్ల ఒర్పుచూపుతున్నారు. మకావో ప్రజలపై జరిగిన కాల్పులను గురించి చైనాపాయకులు వెంటనే ఏమీ మాట్లాడలేదు. తుంగ్‌క్షు దీవిలో జరిగిన సంఘటనలను గురించి రెండు వారాల తరువాత అది కూడా డిసెంబరులో జరిగిన రక్తపాతం తరువాత చైనా పత్రికలు ప్రచురించాయి. చైనా ప్రభుత్వంగాని, చైనావిషయంలో వేరొక పద్ధతిని అవలంబిస్తు విదేశాంగ మంత్రిత్వశాఖగాని. పలువారు పోలీసులు గావించిన యీ కొత్త అత్యాచారం

మాటలు తప్ప మరేం లేదు

పత్రికలలో ఈ వారము ప్రకటించడం, మకావోకు సమీపంలో వున్న కువాంగ్‌టుంగ్ రాష్ట్రంలో కొన్ని పట్టణాలలో రెడ్ గార్డులు ప్రదర్శనలు జరపడం. ఆ రాష్ట్రపు విదేశ సంబంధాల కమిటీ అధిపతి ఒక ప్రకటన చేయడం తప్ప మరేమీజరగలేదు. ఆ ప్రకటనలోకూడ మకావో అధికార్లు తమపణ చెప్పాలని. నేరస్థులను శిక్షించాలని ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మాత్రమే కోరబడింది. ఎందుచేతనోగాని చైనా అధికారులు మకావో హోదా ఏమిటనే ప్రశ్నను లేవదీయడంలేదు. మకావో

జి. కొచిన్

పోర్చుగీసు వలసగా వుండకూడదనే విషయం అసలే ప్రస్తావించడంలేదు

కొంతకాలం యావత్ కొన్ని సంప్రదింపులు జరిగిన తరువాత మకావోలోని పోర్చుగీసు గవర్నరు చై

"కోమిన్‌టరన్ లేఖ" ఫోర్జరీ గాథ

(4 వ పేజీతరువాయి)

బడ్డాయని ఒక కట్టుకథను ఆ పత్రికలు ప్రచురించాయి.

ఆ లేఖ వట్టి ఫోర్జరీ. అప్పుడున్న కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ అనుసరించే విధానాలకూ ఈ లేఖకూ ఏమీ సంబంధం లేదు. సోవియట్ ప్రభుత్వం ఆ లేఖను పూర్తిగా ఖండించింది. ఒక నిష్పక్షపాతమైన న్యాయ విచారణ కమిటీముందు ఆ లేఖనుంచి విచారం జరుపవలసిందిగా డిమాండ్ చేసింది అయితే సబబైన, న్యాయమైన యీ డిమాండ్ త్రోసిపుచ్చబడింది.

ఈ లోపల యీ ఫోర్జరీ లేఖను వుపయోగించుకుని పెద్ద అలజడి లేవదీయబడింది. "మాస్కో కబంధ హస్తం ఇంగ్లండు దాకా వ్యాపిస్తోంది" అని కన్సర్వేటివ్ పత్రికలు గోల మొదలు పెట్టాయి. ఆ రోజులలో "మాస్కో కబంధ హస్తం" బాగా వినియోగించుకోబడింది. వోటర్లు తప్పుదారిలో పెట్టబడ్డారు.

లేబర్ ప్రభుత్వ పతనం

ఆ ఎన్నికలలో టోరీలు గెల్చారు. లేబరు ప్రభుత్వం పడిపోయింది. ఆ ప్రభుత్వం చేసుకున్న ఆంగ్లో—సోవియట్ ఒడంబడికలు ధృవపర్చబడలేదు. అని చెల్లని ప్రశ్నాలు అయిపోయాయి.

ఇప్పుడు కొత్తగా బయటపడిన వివరాల దృష్ట్యా ఆ కథ వేడు ఎలా కనిపిస్తోంది. ఈ లేఖను సృష్టించిన టోరీ పార్టీ దుర్మార్గులు ఈ నాడు లేరు. కాని ఆ లేఖ ఒక విషయాన్ని మాత్రం రుజువు చేస్తోంది. సోవియట్ వ్యతిరేక ప్రచారంగా చెలామణీ అయేది ఎంత మాత్రం నిజంకాదని రుజువు చేస్తోంది.

పూర్వం జారు చక్రవర్తులపైన్యంలో అధికారులుగావుండి, రష్యానుంచి పారిపోయి బ్రిటిషు గూఢచారులతో సహకరించుతూ వుండే ఒక వ్యక్తి, బెర్లిన్‌లో ఈ లేఖను సృష్టించింది. ఈ ఫోర్జరీచేసిన వ్యక్తులెవరో సోవియట్ విదేశాంగ మంత్రిత్వశాఖ ఆ రోజులలోనే ఒక పత్రంలో స్పష్టంగా పేర్కొంది. అయితే వారు తమంతట తాముగా ఈ ఫోర్జరీ చేయలేదు. "లండన్‌లో అధికారహోదాలోవున్న ఒకవ్యక్తి ఆజ్ఞాను సారం ఈ పని జరిగింది. ఫోర్జరీ చేయబడే ఈ "కోమిన్‌టరన్ లేఖ" ఎలా వుండాలో ఆ వ్యక్తే ముందుగా వారికి సూచించాడు.

తెలివితక్కువ ఫోర్జరీ

ఈ లేఖను ఫోర్జరీ చేసినవారు చాలా కష్టపడ్డారు. కాని పొరపాటువారా పనిని సరిగా చేయలేకపోయారు. ఆ లేఖ అసలు ప్రతినివారు ఎవరికీ చూపలేక పోయారు. విదేశ వ్యవహార మంత్రిత్వశాఖ చారిత్రిక పత్రభాండాగారంలోని ఇతర లండన్ శాస్త్రాలయాల చారిత్రికపత్రభాండాగారాలలోగాని ఆ లేఖ అసలు ప్రతిలేదనీ, వున్నదల్లా దాని నకలు అని చెప్పబడేదే అని ఇప్పుడు ధృవపడింది.

అయినప్పటికీ ఈ "కోమిన్‌టరన్ లేఖ" ప్రచారంలో పెట్టబడింది. దానిపై అప్పుడు లండన్‌లోని సోవియట్ రాయబారికి బ్రిటిష్ ప్రభుత్వం ఆక్షేపణ తెలియజేసింది. ఆరోజులలో లేబరుపార్టీ తరపున ప్రధానమంత్రిగావున్న మెగ్డోనాల్డ్ ఆ "లేఖ" సరియైనదో కాదో రుజువయ్యేవరకూ యీఆక్షేపణ పత్రాన్ని అందజేసువద్దని వ్రాతమూలకంగా తెలియజేసినప్పటికీ దానిని ఖాతరుచేయకుండా ఆక్షేపణ తెలుపబడింది. ఆనాడు విదేశాంగ శాఖలో ఉద్యోగులుగావున్న టోరీపార్టీ అభిమానులు, ప్రధాని సలహాను త్రోసిపుచ్చి అపనిచేశారు.

టోరీపార్టీ నిధులనుండి లంచాలు

ఈఫోర్జరీచేసిన వ్యక్తులకు టోరీపార్టీ నిధులనుండి లంచాలు ఇవ్వబడ్డాయి. అనిగాక ఇంకాఇతరుల చేతకూడా ధనం ఇవ్వబడింది. ఈ సొమ్ము స్విట్జర్లండు దేశంలోపుట్టిన ఇమ్‌తుర్న్ అనే ఒక ఇంగ్లీషువానికిఇవ్వబడింది అతడు బ్రిటిష్ గూఢచారిశాఖలో పనిచేస్తూవుండేవాడు ఈఫోర్జరీ జరగడానికిముందు అతడు లార్డ్‌యంగర్‌తో బేరాలుపాగించాడు. లార్డ్‌యంగర్ కన్సర్వేటివ్ పార్టీ కోశాధికారిగా వుండేవాడు "కోమిన్‌టరన్ లేఖ"ను ఫోర్జరీచేసినందుకుఇమ్‌తుర్న్‌కు కర్వేల పౌన్లుముట్టింది. అలాముట్టినట్టు రుజువుచేసే రశీదునకలను "సండే టైమ్సు" పత్రిక ప్రచురించింది. పైమొత్తమేగాక మరో 2500 పౌన్లుకూడా ఇమ్‌తుర్న్‌కు ముట్టింది. అది ఎలా ముట్టిందో తెలియదు. కాని బహుశా బ్రిటిష్ గూఢచారి శాఖవారుగాని, విదేశాంగ శాఖవారుగాని ఇచ్చివుంటారని భావించబడుతోంది.

బ్రిటిషుసమాజ నిర్మాతలైన పెద్దలందరికీ ఈఫోర్జరీతో సంబంధంవుంది. 'కోమిన్‌టరన్ లేఖ'పై రేగినగందరగోళమంతా చల్లబడినతరువాత బ్రిటిషు కన్సర్వేటివ్ పార్టీనాయకులు ఇమ్‌తుర్న్‌కు విందుచేశారు. అప్పటి బ్రిటిష్ ప్రధానియైన బాల్డ్విన్, కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్షుడైన డేవిడ్‌సన్, ప్రొక్యురేటర్ అయినజనరల్ హోర్ ప్రభృతులంతా అందుకు హాజరయ్యారు.

"కోమిన్‌టరన్ లేఖ" ఫోర్జరీ వివరాలు బైటపడటానికి 42 ఏళ్ళుపట్టింది. ఆలస్యమైనా నిజంబైటపడింది. అబద్ధం కాగతప్పి రుజువైంది. (సోవోత్రి)

తోకచుక్కల ద్వారా గ్రహాలమధ్య జీవపదార్థాల మార్పిడి

తోకచుక్కల, విశ్వంలోని ఇతర పదార్థాల పరిశీలనవల్ల, సూర్యకుటుంబంలో జరిగే పరిణామాల నిజస్వభావం ఏమిటో వివరించడానికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి తోకచుక్కల భౌతిక లక్షణాలను వాటి చలనాన్ని గురించి వివిధదృక్పథాలతో సేకరింపబడిన అపారమైన సమాచారాన్నిబట్టి, గ్రహాలలో జరిగేప్రేలుళ్ళు ఫలితంగానే అవి ఉద్భవిస్తున్నాయనే నిర్ణయానికి రావచ్చు. లోగడ ఎప్పుడో ఫ్రెంచి శాస్త్రజ్ఞుడైన జోసెఫ్ లూయి లగ్రాంగిచే ప్రతిపాదింపబడి విస్మరింపబడి, 1931-32 లో సోవియట్ శాస్త్రజ్ఞులచే తిరిగి ప్రతిపాదింపబడిన సిద్ధాంతాన్ని ఇది స్ఫురణకు తెస్తుంది.

తోకచుక్కలలోనూ. ఉల్కలలోనూ రోదసీధూళిలోనూ వివిధ గ్రహాల, ఉపగ్రహాల ఉపరితలాల పొరలకుచెందిన పదార్థాలు వున్నాయన్న విషయంలో సందేహంలేదు. వాటిలో పూర్వం సంభవించిన అగ్ని పర్వతపు ప్రేలుళ్ల ఫలితంగానే ఇవి ఉద్భవించాయి.

ఈ సిద్ధాంతాన్ని బలపర్చే ఉదాహరణలు, తోకచుక్కలకు సంబంధించిన మంచుగడ్డ ముక్కలు, గ్రహాలకు సంబంధించిన తోకచుక్కల కుటుంబాలు. బృహస్పతిలోనూ శుక్రునిలోనూ పెద్ద ఎత్తున సంభవించేఅగ్నిపర్వతపుప్రేలుళ్లు. చంద్రుని ఉపరితల నిర్మాణం మొదలైనవి.

గ్రహాల పగటు సాంద్రతలను పరిశీలించడంద్వారా ఒక నూతన వాదం బయలుదేరింది. అది సబబై నదిగానే కనిపిస్తోంది. ఆదేమిట అంటే గ్రహాలు సూర్యునికి ఎక్కువదూరం అవుతున్నకొద్దీ వాటి పగటు సాంద్రత మారుతోంది. ఈ గ్రహాలలోవచ్చిన పరిణామాలకు వాటి పగటు సాంద్రత ఒక చిహ్నంకాదా? ఆరంభంలో గ్రహాల పగటు సాంద్రత సూర్యుని పగటు సాంద్రతతో దాదాపు సమానంగా వుండివుండవచ్చు. తరువాత అవి చల్లబడటం మూలంగా మూ, వాటిలో అగ్నిపర్వతపు ప్రేలుళ్ళు సంభవించడం మూలంగానూ. వాటి ఉపరితలం మీదగల తక్కువ సాంద్రతగల పదార్థాలు బైటికి తోసివేయబడి తోకచుక్కలుగాను. ఉల్కా పదార్థాలుగానూ ఏర్పడ్డాయి. సూర్యకుటుంబం ఉనికిలోకి వచ్చినప్పటినుంచీ నేటివరకూ దానిలో ఏర్పడిన తోకచుక్కల. ఉల్కల ఇతర ఖగోళ పదార్థాల మొత్తం పరిమాణం, వివిధ గ్రహాలు కోల్పోయిన పరిమాణంతో సమానంగా వుందని అంచనా వేయబడుతోంది.

వివరమైన ఖగోళపదార్థ పరిశీలన తెలుపుతున్న దేమిటంటే. గ్రహాలూ, వాటి ఉపగ్రహాలూ కూడా ఆరంభంలో చాలా తీవ్రమైన ఉష్ణోగ్రతగల వాయు ముద్దలులాగనే వుండేవి. వాటిలోవున్న పదార్థాల పరిమాణాన్నిబట్టి అవి వేరు వేరు వేగాలతో చల్లబడ్డాయి. మొదట వాటి ఉపరితల భాగాలు చల్లబడ్డాయి. ఆఉపరితలాల మీద మిశ్రమ పదార్థాలు ఏర్పడ్డాయి. గ్రహాలపైన ఒక పల్చని తెరదు. వాయువుతో కూడిన వాతావరణం ఏర్పడాయని కూడా చెప్పవచ్చు. ఆ దశలో వేడినీటి సముద్రాలు వుండేవని కూడా చెప్పవచ్చు. గ్రహాల అంతర్భాగంలో కూడిన వాయు పదార్థాలు, గోళపు పై తెరదును బద్దలు చేసుకుని పైకివస్తాయి, అవే అగ్ని పర్వతపు ప్రేలుళ్లు. మొదట ఇవి బలహీనమైనవిగా వుంటాయి. గోళపు పైతెరదు ఎక్కువ దళసరిఅయి, ఎక్కువ గట్టిపడితే ఈ అగ్ని పర్వతపు ప్రేలుళ్ళు ఎక్కువ తీవ్రమైనవిగానూ, వినాశకరమైనవిగానూ వుంటాయి.

ఆచార్య నెర్గివిసెఖ్ స్వ్యాత్‌స్కీ

ఉదాహరణకు పెద్ద గ్రహాలనే తీసుకుని చూద్దాం. వాటి పైతెరదు ఇంకా వేడిగానే వుందని నమ్మడానికి ఆధారాలున్నాయి. వాటి లోపలి నుంచిపైకి వచ్చే వేడిమే వాటి చుట్టూ వుండే వాతావరణాన్ని వాయు రూపంలో వుండేటట్లు చేస్తోంది. హైడ్రోకార్బన్ మిశ్రమాలతో కూడిన వెచ్చని సముద్రాలపై శక్తివంతమైన వాతావరణపు ప్రభావంమూలంగా అవి ప్రాథమిక జీవపదార్థానికినిలయాలవుతాయి. ఆ తరువాత అక్కడ జీవ పరిణామక్రమం ఏర్పడుతుంది.

తోకచుక్కల రూపంలో రోదసిలోకి విసరబడే మంచు, మంచుగడ్డలు రోదసిలోవుండే జీవపదార్థాన్ని కొన్ని లక్షల సంవత్సరాలపాటు సూర్యునినుండి వెలువడే అల్ట్రావైలెట్ కిరణాలనుండి, ఎక్సురేలనుండి, ఇతర రేడియేషనునుండి రక్షిస్తాయి. అవి ఇతర గ్రహాలను విడికొన్నప్పుడువాటిఉపరితలంమీదజీవాణువులను ప్రవేశపెడతాయి.

ఖగోళపు ఉపరితలంమీదికి రోదసినుంచి మంచుగడ్డలు వచ్చి పడినట్లు చారిత్రిక సాక్ష్యంవుంది. దళసరి అయిన మంచుగడ్డల పొర జీవపదార్థాన్ని, మైక్రోబులను, సూక్ష్మజీవులను కాపాడతాయి. ఈ పని రోదసిలోనూ జరగవచ్చు. గ్రహాల ఉపరితలాల మీదాజరగవచ్చు. సూర్యకుటుంబంలోని గ్రహాల మధ్య జీవపదార్థ మార్పిడికి తోకచుక్కలు, ఉల్కలు ఒక సాధనంగా ఉండవచ్చు.

ఖగోళంమీద వున్న అన్ని రకాల జీవరూపాలూ ఇతర గ్రహాల ఇప్పుడున్న లేక ఒకప్పుడు వుండిన ప్రాణుల రూపాలను పోలివుండడానికి ఎక్కువ అవకాశంవుంది. ఈ జీవుల పరిణామంలో ఏదో ఒక దశ ఇప్పుడు చంద్రమండలలోనూ, అంగారకునిలోనూ బుధునిలోనూ వుండి వుండాలి. ఇతర పెద్ద గ్రహాలలోనూ, వాటి ఉపగ్రహాలలోనూ మైక్రోసూక్ష్మ జీవులుండవచ్చు.

గ్రహాలమధ్య జీవపదార్థ మార్పిడి

ఖగోళపదార్థాల పరిశీలకుల దృష్టిని శుక్రునిమీది పరిస్థితులు ప్రత్యేకించి ఆకర్షిస్తాయి. శుక్రుని ఉపరితలంమీద కొన్ని చోట్ల ఉష్ణోగ్రత చాలా తక్కువగా వుంటున్నప్పటికీ. తీవ్రమైన వాతావరణ మార్పులు జరుగుతున్నప్పటికీ అక్కడ ఉన్నతరూపం చెందిన ప్రాణులు వుండివుండాలి. శుక్రగ్రహంమీద ప్రాణులు భూగోళంమీదప్రాణులు అభివృద్ధి చెందిన విధంగానే అభివృద్ధి చెందివుండాలి. 8 వేల సంవత్సరాల క్రితం శుక్రగ్రహంమీద పెద్ద ఎత్తున సంభవించిన మార్పులు అక్కడి ప్రాణుల అభివృద్ధిని చాలవరకు నిరోధించి వుండవచ్చు. కాని, అది అక్కడి ప్రాణులన్నిటినీ నాశనంగావించి వుండవు భూగోళంమీద జరిగిన సంఘటనలనే అందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. కాలక్రమంలో భూగోళంమీదకూడా అనేక అగ్ని పర్వతపు ప్రేలుళ్లు సంభవించాయి. కాని వాటి మూలంగా భూగోళంమీద ప్రాణులన్నీ నాశనం కాలేదు. కొత్త పరిస్థితులకు పరిణామాలకు అలవాటుపడగల అద్భుతమైనశక్తి ప్రాణులకు వుంది. దాని మూలంగా భూగోళంమీద అవి మరింత అభివృద్ధి చెందాయి. శుక్రగ్రహం చుట్టూ దట్టమైన మబ్బు తెరలు వుండటం మూలంగా అక్కడ ప్రాణులున్నాయని చెప్పగల ప్రత్యక్ష సాక్ష్యం మనకు లభించడంలేదు.

ఉద్భిజ్జ ప్రపంచంలోనూ. జంతు ప్రపంచంలోనూ నేడున్న అసంఖ్యాకమైన రకాలకూ, గృహాలమధ్య తోకచుక్కలద్వారా మార్పిడి అవుతున్న జీవ పదార్థానికీ కొంతవరకు సంబంధం వుందని భావించబడుతోంది. భవిష్యత్తులో మన అంతరిక్ష యాత్రికులు ఇతర గ్రహాలమీద కూడా, భూగోళంమీద వున్న మాదిరి ప్రాణులనే చూడవచ్చు.

రక్త సంబంధమైన వ్యాధులు: వాటికి చికిత్సలు

ఏకైక యేళ్ళ క్రిందట, పొండురోగ, అత్యంత తీవ్రమైన వ్యాధిగా సుమంజులకు లోనగనివ్యాధిగానూ పరిగణింపబడేది. కానిచాలా త్వరలోనే విటమిన్ బి- 12 ఆ వ్యాధిని పూర్తిగా నయంచేయడానికి తోడ్పడుతుందని రుజువు చేయబడింది. ఈవిటమిన్ బి-12 పాండురోగానికి గురిఅయిన రోగికి తిరిగి ఆరోగ్యాన్ని మళ్ళీఅటువంటి తీవ్రపరిస్థితి రాకుండా కూడా కాపాడుతుంది. ఆవిధంగా అపాయకరమైన పాండురోగం అపాయకరం కాకుండా పోయింది. ఇందులో అత్యంత ఆసక్తిదాయకమైన విషయం ఏమిటంటే ఈవిటమిన్ బి-12ను చిన్న మోతాదులో ఇస్తేచాలు, ఈవ్యాధి తిరిగి రాకుండా చేయడానికిమిల్లీగ్రాములలో 1/10 వంతుచొప్పునగాని, 2/10వవంతు చొప్పునగాని, సంవత్సరంలో కొన్ని సార్లు ఇస్తేచాలు.

మరొక ఉదాహరణ పుట్టుకతో సంభవించేపాండురోగం, ఈవ్యాధిలో శరీరంలోని ఎర్రరక్తకణాలు త్వరితగతిని నాశనం అవుతూ వుంటాయి. శరీర భాగాలకు ప్రాణవాయువును సరఫరా చేసేది ఎర్రరక్తకణాలే గనుక అవి నాశనం కావడంవల్ల ప్రాణవాయులోపం ఏర్పడుతుందని వేరేచెప్పనక్కరలేదు. ఈవ్యాధివచ్చిన పిల్లలు శారీరకంగాను మానసికంగానూ, అభివృద్ధి చెందరు. క్రూరమైన యీవ్యాధికి కూడా నేడుచికిత్సవుంది. ప్లీహాన్ని తొలగించే చిన్న శస్త్రచికిత్సద్వారా ఈ వ్యాధిని నయంచేయవచ్చు. ఈశస్త్రచికిత్స జరిగిన పిల్లలకు మరెప్పుడూ పాండు రోగంగాని, కామెర్లవ్యాధిగాని రాదు.

శ్వేతరక్త కణాభివృద్ధి వ్యాధి

రక్తసంబంధమైనదే అయిన, అత్యంత ప్రమాదకరమైన మరొకవ్యాధి శ్వేత రక్తకణాభివృద్ధి (లుకేమియా) ఈ వ్యాధి ప్రధాన లక్షణం ఏమంటే, శరీరంలోని శ్వేత రక్తకణాలను, ఎక్కువ చేయడం వాట నిర్మాణస్వరూపాన్ని మార్చివేయడం, తెల్లరక్తకణాలు శరీరంలో ప్రవేశించే అంటువ్యాధిక్రిములను ఎదిరించడంలోనూ ఆ విధంగా శరీర వ్యాపారక్రమాన్ని సరిగా ఉంచడంలోనూ ప్రధాన పాత్రను నిర్వహిస్తాయి సామాన్య రక్తసంబంధమైన వ్యాధిగా మాత్రమే పరిగణింపబడదు. మొత్తం శరీరానికంతకూ సంబంధించిన వ్యాధిగానే పరిగణించి జాగ్రత్తగా చికిత్స చేయాలి.

శ్వేత రక్తకణాభివృద్ధి వ్యాధికిచికిత్స చేయడం చాలా కష్టమైనపని. రోగికి వైద్యునికీకూడా చాలా ఓపిక. పట్టుదల వుండాలి. ఈవ్యాధిలో చాలారకాలున్నాయి. అవన్నీ పూర్తిగా నయం అవుతాయని చెప్పలేము. అలా అని నిరుత్సాహపడవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. అమాటకొస్తే మధుమేహంలాంటి వ్యాధికూడా పూర్తిగా నయం కాదు. అయినప్పటికీ కొన్ని దశాబ్దాలుగా కొన్ని వైద్యచర్యలు తీసుకోబడటం మూలంగా చాలా మంది మధుమేహరోగులు ఆరోగ్యవంతులవుతున్నారు.

యూరి లారియే

శ్వేత రక్తకణాభివృద్ధి వ్యాధికి చేసే చికిత్సకూడా మంచి ఫలితాలను సాధించింది. మొదటి విషయం ఏమంటే యీ వ్యాధిని పూర్తిగా నయంచేయవచ్చునని నిర్ధారణఅయింది. ఈవ్యాధిమూలకంగా ఊపిరి తిత్తులవాపు (న్యుమోనియా) వచ్చినరోగులు చాలా మంది పూర్తిగా నయంచేయబడి ఆరోగ్యవంతులయారు.

వేరువేరు రకాలు-వాటికి కారణాలు

వివిధదేశాలలో వివిధ వయస్సులకు చెందిన లుకేమియా రోగులను గురించి చాలా ఆసక్తిదాయకమైన సమాచారం సేకరింపబడింది. యూరప్‌లోనూ అమెరికాలోనూ ఎక్కువగా సంభవించే తోషరస సంబంధమైన లుకేమియా వ్యాధి చైనా, జపాను, మలయా దేశాలలో ఎప్పుడూసంభవించలేదు.

ఒక దేశంలో నివసించే వేరు వేరు జాతుల ప్రజలలోకూడాతేలు కేమియా వ్యాధివేరువేరువిధాలుగా సంభవిస్తోంది. ఉదాహరణకు అమెరికాలో నివసించే తెల్లవారికి వచ్చినంత తీవ్రంగా ఇది నీగ్రోలకు రావడంలేదు. అమెరికాలోనే యూదుజాతికి చెందని వారికంటె యూదు జాతీయులలోనే ఇది ఎక్కువగా సంభవిస్తోంది. దీనినిబట్టి కొన్ని జాతులప్రజలలో ప్రకృతిసిద్ధంగా యీ వ్యాధినిరోధక లక్షణాలుండి వుండాలి. ప్రయోగశాలల్లో వుండే జంతువులలో, ఉదాహరణకుఎలుకలలోకొన్నిరకాలకు తేలుకేమియావ్యాధి తరచుగా వస్తోంది మరికొన్ని రకాలలో అంటు రావడమే లేదు. అందుచేత కొన్నిజంతువులలోనూ, కొన్ని జాతులు ప్రజలలోనూ వుండే ప్రకృతిసిద్ధమైన ఈ వ్యాధి నిరోధక లక్షణాల విస ఏమిటో తెలుసుకోడం అవసరం. అది యీ వ్యాధి నిర్మూలన కృషికి చాలా తోడ్పడుతుంది.

కొన్నిరకాలలు కేమియావ్యాధికొన్ని వయస్సులలోని వర్గాలకు మాత్రమే వస్తుంది. తోషరస సంబంధమైన దీర్ఘలుకేమియా వ్యాధి వయస్సు ముదిరిన వారికే పరిమితమైన వుంటోంది అందులోనే మరొక రకమైన తీవ్ర లింఫోబ్లాస్టిక్ లుకేమియాఎక్కువగా చిన్న పిల్లలకే వస్తోంది.

దీనినిబట్టి తేలేది ఏమంటే ఒకజాతికి చెందినవారైనప్పటికీ ఈ లుకేమియా వ్యాధి అందరికీ ఒకలాగే సంభవించడం లేదు. తోషరస సంబంధమైన దీర్ఘలుకేమియా వ్యాధి ఒక్కొక్కప్పుడు చాలా సంవత్సరాలుంటుంది. కొన్ని దశాబ్దాలవరకూ కూడా వుండవచ్చు. అది రోగియొక్క సాధారణ ఆరోగ్యానికి భంగం కలిగించకుండానే వుండవచ్చు.

ఈ లుకేమియావ్యాధికి జరిగే చికిత్స పద్ధతులను మెరుగు పర్చడంకోసం కొత్త ఔషధానిని కనిపెట్టడంకోసం నేటి వైద్యశాస్త్రం తీవ్రంగా అన్వేషణ జరుపుతోంది.

ఈవ్యాధినయంచేయడానికి నేడుచాలా రకాల మందులు వాడబడుతున్నాయి పిల్లలకు సంభవించే తీవ్ర లుకేమియా వ్యాధికి. పెర్డ్నిన్, ఓలోన్, 6-మెర్కాప్టోపురిన్, మెటోట్రెక్సేట్ మొదలైన మందులు వాడబడుతున్నాయి. అవి బాగా పని చేస్తున్నాయి.

ముకలకు సంభవించే మైలోమా వ్యాధి మనిషిని తరుచు చాలా రోజులు పడక పెట్టిస్తుంది. దానికి. సార్కోలిసిన్, అసాలిన్ అనే సోవియట్ మందులు

(మిగతా రేవ పేజీలో)

సెంటిస్టులు నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును కనుగొన్నారు

క్రొత్త

మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశ పెట్టబడినది

బాధ మా సమస్య: 'ఆస్ప్రో' యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తూన్న సెంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రోఫైన్‌డ్ అంటే ఏమిటి? మైక్రోఫైన్‌డ్ అంటే, 'ఆస్ప్రో'లోని నొప్పిని పోగొట్టే పదార్థము మునుపటి రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు, ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పనిచేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది

బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇమిడుతుంది—అందువల్ల మీకు, నొప్పి తగ్గడానికి చాలాసేపు అగాలి.



ఇది మైక్రోఫైన్‌డ్ చెయ్యబడుట వలన, ప్రతీ. క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, ఇది అతి త్వరగా ఇమిడి. అతి శీఘ్రంగా నివారణ చేస్తుంది.

అతి శీఘ్రంగా పనిచేస్తుంది - చాలా సేపు ఉంటుంది: క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'లోని చురుకైన, పదార్థము సులభముగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటలదాకా వుంటుంది. ఇందువల్లనే, మైక్రోఫైన్‌డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలాసేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము: క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అల్లాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లతో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.

వీటికోసం క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి · తల నొప్పి · ఒళ్లు నొప్పి · పంటి పోటు · కీళ్ల నొప్పి · జ్వరముతో కూడిన జలుబు · ఫ్లూ · కీళ్ల నొప్పిలతో కూడిన జ్వరము · గొంతుక నొప్పి.

మోతాదు: పెద్దవారికి. రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.



క్రొత్త మైక్రోఫైన్‌డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

విక్టోరియా ఉత్పత్తి

A.G-1-67-TL